ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 02 జులై, 2024 | పేజీలు : 6

## 3న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటన




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాల్లో నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ నెల 3న పర్యటించనున్నట్లు సోమవారం మంత్రి కార్యాలయం నిర్వాహకులు తెలియజేశారు. హుజూర్‌నగర్‌లో రామస్వామిగుట్ట వద్ద స్మశానవాటిక,మినీస్టే డియం స్థల పరిశీలనలు జరిపి మేళ్లచెర్వులో రూ.1కోటి 50లక్షలతో నిర్మించే కమ్యూనిటీహాల్, రూ.55లక్షలతో నిర్మించే శివాలయం రాజగోపురం పనులకు,పాలకవీడులో తహసీల్దార్, ఎంపిడివో,పోలీస్టేషన్‌ల భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి హుజూర్‌నగర్,నేరేడుచర్ల టియూఎఫ్ఐడిసి పనులపై సమీక్షించ నున్నట్లు తెలిపారు.కోదాడలో రూ.8కోట్లతో నిర్మించే మినీట్యాంకు బండ్,రూ.6కోట్లతో నిర్మించే టౌన్‌హాల్ పనులు, రూ.50లక్షలతో ఖమ్మం క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.




## అక్రమంగా నిల్వచేసిన బాణాసంచా పట్టివేత

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** అక్రమంగా దుకాణాల్లో నిల్వ ఉంచిన బాణాసంచాలను సోమవారం సూర్యాపేట పట్టణ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ బాలకృష్ణ, ఎఎస్ఐ వెంకన్నలు తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని అలంకార్ రోడ్డులోని స్వాతి పేపర్ మార్ట్, అరుణోదయ ప్రింటర్ ప్రెస్, శ్రీ లక్ష్మి ఆఫ్ ప్రింటర్స్ అండ్ డిజిటల్ ప్రింటర్స్‌లలో తనిఖీలు నిర్వహించగా వీటిలో స్వాతిపేపర్‌మార్ట్, శ్రీ లక్ష్మి ఆఫ్‌ప్రింటర్స్‌అండ్ డిజిటల్ ప్రింటర్స్‌లో బాణాసంచాలు పట్టుబడ్డాయి. వీటిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలను ఎస్ఐ బాలకృష్ణ అడగగా చెప్పేందుకు నిరాకరించారు. అసలు మీరు ఎవరు.. ఇక్కడికి ఎందుకు వచ్చారు... నా అనుమతి లేకుండా వీడియోలు, పోటోలు తీయడం ఏమిటని మీడియాపై చిందులేశారు. ఏమైనా వివరాలు కావాలంటే పోలీస్ స్టేషన్‌కు తరువాత రండీ.. అంటూ తన పోలీస్ బాషలో చెప్పారు. ఈ విషయమై పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌ను వివరణ కోరేందుకు ఫోన్‌లో పలుమార్లు సంప్రదించగా నేను బిజీగా ఉన్నా.. తరువాత చేయండి అంటూ ఫోన్ పెట్టేశారు.




## ప్రజావాణికి స్పందన అపూర్వం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని, ఇట్టి సదావకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో తీసుకుస్తున్న దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం మౌఖికంగా సూచించడంతో పాటు లిఖిత పూర్వకంగా దరఖాస్తు దారునికి సమాధానం అందించాలన్నారు. వివిధ శాఖల ద్వార వచ్చిన సమస్యలను ఆయ శాఖల అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండలం స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను జిల్లా స్థాయి లో తీసుకురావాలాని ఆయన తెలిపారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులపై తీసుకునే చర్యలల్లో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమనికి మొతంగా 16దరఖాస్తులు రాగ అందులో రెవెన్యూ డిపార్ట్మెంట్‌కు 13, ఇతర శాఖలకు 3 వచ్చినట్లు స్థానిక ఎంపీడీఓ ఉమేష్ కుమార్ తెలిపారు. మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రైతు రాజ్యం స్థాపించడమే లక్ష్యం

**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అనుదుకోసం ఆగస్టు 15 నుండి రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సీఎం ఆదేశం 30 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేయనున్నామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని కేంద్ర సహకారంతో కార్యాలయంలో నల్లగొండ జిల్లా నూతన డిసిసిబి అధ్యక్షునిగా ఎకగ్రీవంగా ఎన్నికైన కుంభం శ్రీనివాస్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రైతు రాజ్యం స్థాపించడమే తమ లక్ష్యమన్నారు. నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షునిగా కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక పట్ల మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ రెడ్డికి రైతులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమన్నారు. గతంలో తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 70 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసింది.బత్తాయి రైతులతోపాటు, అన్ని రకాల పంటలు పండించే రైతులకు సేవ చేయవచ్చని, డిసిసిబి చైర్మన్ కి అందరి సహకారం ఉంటుందని తెలిపారు. పదవి ముఖ్యం కాదని,రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, డిసిసిబి ద్వారా గతంలో వెయ్యికోట్ల విద్యా రుణాలు ఇవ్వడం జరిగిందని,ఇప్పుడు దాన్ని అదిగమించి ఋణాలివ్వాలని సూచించారు. ప్రస్తుతం 25కోట్ల రూపాయల టర్నోవర్‌తో బ్యాంకు ముందుకు సాగుతున్నదని, దానిని 300 కోట్లకు తీసుకెళ్లాలన్నారు. రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని నూతన డిసి సి బి అధ్యక్ష్యులు కుంభం శ్రీనివాస రెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,డిసిఎంఎస్ అధ్యక్షులు బొల్ల వెంకటరెడ్డి, బిసిసిబి సిఈఓ శంకర్రావు, డిసిసిబి ఎన్నికల నిర్వహకులు, డిసిఓ కిరణ్ కుమార్, వైఎస్ చైర్మన్ ఎసిరెడ్డి దయాకర్‌రెడ్డి డైరెక్టర్లు ఉన్నారు.

### కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు

**నల్లగొండ :** విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు పొందాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.సోమవారం అయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్ బి సి కాలనీలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మిగతా 6లో



## సామేల్‌కు చేదు అనుభవం

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** నియోజకవర్గ పరిధిలోని అర్వపల్లి మండలంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు సోమవారం చేదు అనుభవం ఎదురైంది. సొంత పార్టీ నేతలు, కార్యకర్తల నుండే నిరసన సెగ తగిలింది. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాధాలు చేస్తూ రోడ్డుపై ఎక్కి నిరసన తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మెల్యే మందుల సామేల్ మండలంలోని బొల్లంపల్లి గ్రామంలోని శివాలయంలో జరిగే ద్వితీయ వార్షికోత్సవానికి వెళ్లారు. అతను అక్కడికి వస్తున్నట్లుగా బిఆర్ఎస్ నేతలకు తప్పా సొంత పార్టీ కాంగ్రెస్ నేతలకు తెలియకపోవడంతో గ్రామశాఖ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నాయకులు అతడిని నిలదీశారు. అక్కడి నుండి మండల కేంద్రంలో జరిగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగే సమావేశానికి హాజరయ్యారు. అక్కడ కుడా అతను వస్తున్నట్లు స్థానిక నేతలకు ఏలాంటి సమాచారం లేదు. దీంతో స్థానిక నాయకులు మొరపాక సత్యం, యోగానందచారి, యువజన కాంగ్రెస్ నాయకులు వెల్పుల రమేష్, శిగ నజీర్‌లు ఎమ్మెల్యే తీరును తప్పు పట్టారు. పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేసి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌కు అత్యంత సన్నిహితుడు కాగా అతను ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాడు. ఆ నాటి నుండి స్థానిక నేతలను పట్టించుకోకుండా పార్టీ మారి వచ్చిన

మిగతా 6లో

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



**ప్రజాపక్షం/చండూరు:** నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ యొక్క ప్రథమ లక్ష్యం అని ఫౌండేషన్ చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. రెండు సంవత్సరములకు గాను ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులను మున్సిపాలిటీలోని నిరుపేదలకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ జీవితంలో మా కుటుంబం సంపాదించిన సంపాదనలో కొంత శాతం నిరుపేద ప్రజలకు అందించి సేవ చేయాలనే లక్ష్యంతో కుటుంబ సభ్యులంతా ఆలోచించి తీసుకున్న నిర్ణయం అని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు మా గాంధీజీ ఫౌండేషన్ తీసుకువస్తుందని తెలిపారు. అనంతరం డాక్టర్స్ డే ను పురస్కరించుకొని పలువురు డాక్టర్లను తమ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ నర్సింహ్మ, డాక్టర్ రవి, డాక్టర్ వెంకట్, డాక్టర్ రాంప్రసాద్, చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, మునిషి సమత, కోడి ప్రీతి, బుషిపాక యాదగిరి, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండలంలోని దొండపాడు గ్రామంలో ఉన్న గ్రంథాలయంలో గ్రామ పెద్ద సమక్షంలో గ్రంథాలయ నూతన కమిటీని సోమవారం ఎన్నుకోవడం జరిగింది.గ్రంథాలయ నూతన కమిటీ అధ్యక్షునిగా వి.హనుమారెడ్డి,ఉపాధ్యక్షునిగా దాసరి కరుణాకర్,కార్యదర్శిగా బత్తుల జోజప్ప,ట్రెజరర్‌గా కుంటిగొర్ల సైదులు,సభ్యులుగా పి.నరసింహారెడ్డి, కొత్తపల్లి శివ,రేపాల రవి కుమార్, గాలి గురుసాయి,దొంగల నాగవేణు, కటికర్ల సాయి, పోతుల గోపిలను ఎన్నుకోవడం జరిగింది.

## సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రెండవ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షా సమయంలో డీఎస్సీ గ్రూప్ టు సెట్ నెట్ పరీక్షలు ఉండడంతో వాయిదా వేయాలని అనేక మార్లు రిజిస్ట్రర్ కి విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో యూనివర్సిటీ విద్యార్థులందరూ కలిసి అద్దంకి జాతీయ రహదారిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు పట్ల వివక్షత చూపిస్తుందని ఇన్చార్జి వీసీ నవీన్ మెటల్ నల్గొండ జిల్లా మంత్రి తక్షణమే ప్రభుత్వం యూనివర్సిటీలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని యూనివర్సిటీ విద్యార్థులు కోరారు.

## 3న సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** ఈ నెల మూడవ తేదీన మండల కేంద్రంలోని పిఏసిఎస్(ప్యాక్స్) కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ప్యాక్స్ చైర్మన్ తాళ్లూరు మురళి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించ బడుతుందని ప్యాక్స్ సీఈవో నిమ్మల అంజనేయులు తెలిపారు.

## సొసైటీలకు మీసేవా కేంద్రాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆన్ లైన్ సేవలు అందిస్తున్న కామన్ సర్వీస్ సెంటర్స్ వివిఈ సొసైటీలకు ప్రభుత్వం మీ సేవా కేంద్రాలను కేటాయించాలని సిఎస్‌సి వివిఎల్ సోసైటి సభ్యులు సోమవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోసైటి అధ్యక్షులు కస్తూరి నాగరాజు మాట్లాడుతూ తమ కేంద్రాల ద్వారా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అనేక రకాల పౌర సేవలు ఆయుష్మాన్ భారత్, ఇకెవైసి, ఆర్థిక సర్వే, ఈ శ్రమ్ కార్డు వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే మీ సేవా కేంద్రాలను తమకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోసైటి ఉపాధ్యక్షులు ధరావత్ హరిప్రసాద్, సహాయ కార్యదర్శి తాడూరి లింగయ్య, సంతోష్, రాంపాక అభినవ్, జలగం శివ గౌడ్, దైద సురేందర్, మాధవరావు, యాదగిరి పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ ఉప్పల సంపత్‌కు పరామర్శ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రముఖ వ్యాపారి, మాజీ కౌన్సిలర్ ఉప్పల సంపత్ కుమార్ భార్య ఉప్పల అనురాధ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, జెడ్పిటిసి జీడి భిక్షం, పెన్ పహాడ్ ఎంపిపి నెమ్మాది భిక్షం, మాజీ జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు వై వెంకటేశ్వర్లు, మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, సయ్యద్ సలీం, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూరబాలసైదులు గౌడ్, కౌన్సిలర్ తాహెర్ పాషా, బత్తుల రమేష్ ఉన్నారు.

## ఖాళీ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లోని ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయంసమీపంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్సి పరీక్ష గడువును డిసెంబర్ వరకు పొడిగించి, గ్రూప్ 3, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు. గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని, ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా జాబ్ క్యాలెంటర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ జెఏసి జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, నాయకులు పి శ్రీనివాస్, శ్రవణ్, నరేష్, విఠల్,సత్య,భవాని, జ్యోత్స్న, నజియా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రభుత్వ విద్య నాణ్యమైన విద్య అని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆవార్డు కౌన్సిలర్ వీరప్లాటి గాయత్రిభాస్కర్‌తో కలిసి ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు,శానిటేషన్‌ను అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.డి లతీఫ్, పిడి జనార్ధన్‌రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపిడివో బాలరాజురెడ్డి అన్నారు. సోమవారం ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 60 దరఖాస్తులు వచ్చాయని అందులో ఎంపిడివో అధికార పరిధిలో 43 దరఖాస్తులు, రెవెన్యూ పరిధిలో 17 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక అధికారి ద్వారక్, ఎంపివో వెంకటనర్సింహారావు, డా. ఉషారాణి, ఏపిఎం శ్రీనివాస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ, అబ్బనబోయిన వరలక్ష్మీ, వివిధ విభాగాల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్ వినోద్ రెడ్డి, అమర్, శ్రీరాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 3న హైద్రాబాద్‌లోని కోటి టీవీ వీపీ కార్యాలయం ఎదుట జరపనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయ్యద్ అన్నారు. సోమవారం ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, కేర్, సెక్యూరిటీ కార్మికులకు రూ.13,600వేతనం అందించాలన్నారు. శ్రీను, శాంతమ్మ, జుబేర్, శ్యామల, పద్మ, రాజు, వెంకటమ్మ, సైదమ్మ, కరుణ, దేవకి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## సత్వరమే పరిష్కారం

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ప్రజావాణిలో వచ్చిన మండల స్థాయి సమస్యలను వెంటనే స్పందించి పరిష్కరించాలని జేసీ కె.పూర్ణచంద్రరావు కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా అధికారులు పరిష్కరిస్తారన్నారు. కాగా ఆయా సమస్యల పరిష్కారం కోసం ప్రజల చేసుకున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిశర్మ, తహసీల్దార్ హరిబాబు, స్పెషల్ ఆఫీసర్ జూలకంటి వెంకట్‌రెడ్డి, ఏవో సరిత, ఏపీఎం కృష్ణమూర్తి, పీఆర్ ఏఈ ఉమా, ఎన్‌ఏ భరద్వాజ్, టైపిస్ట్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బిసిని నియమించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా 50శాతంకు పైగా ఉన్న బీసీని నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా అన్ని కులాల వారికి అవకాశం కల్పించారని, బీసీలకు ఒక్కసారి కూడా అవకాశం కల్పించలేదని ఆరోపించారు. ప్రతిసారి సామాజిక న్యాయం గురించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ బీసీలకు మాత్రం న్యాయం చేయడం లేదన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మార్కెట్ కమిటీ పదవి బీసీకి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, ఊరి బండి శ్రీనివాస్‌యాదవ్, అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులు.. పునర్జన్మను ప్రసాదిస్తున్న దేవుళ్లు



**ప్రజాపక్షం/చండూరు:** జూలై 1 డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సోమవారం చండూరులో పేదలకు వైద్యం అందిస్తున్న డాక్టర్ నాగిళ్ల నర్సింహ్మాను ఘనంగా సత్కరించి అభినందించారు. కొరిమి ఓంకారం, అబ్బనగోని అంజయ్య, కర్నాటి వెంకటేశం, బోయపల్లి రాములు, గంట శ్రీను, బొడ్డు ముత్తయ్య, సోము కృష్ణయ్య, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** వైద్యులు దేవుళ్లతో సమానమని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని లింగగిరి పిహెచ్‌సి నందు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పిహెచ్‌సి,బస్తీదవాఖాన వైద్యాదికారులైన డాక్టర్‌లు పుష్పలత,కళ్యాణి,వాణిలను శాలువాలతో ఆయన ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ కరోనా వంటి భయంకర మైనటువంటి పరిస్థితులలో వైద్యులు దేవుళ్లుగా మారి సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పద్మ,సూపర్‌వైజర్ పద్మ,ఆరోగ్యసిబ్బంది ఇందిరాల రామకృష్ణ,ఉదయగిరి శ్రీనివాస్,ఎల్‌టీ రమేష్,జ్యోతి, వాణి, సంతోషి, ప్రశాంతి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని వాసవి,వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్‌డే, చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవాన్నినిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారి పున్న నాగిని,ప్రముఖ వైద్యులు స్వప్న,చార్టెడ్ అకౌంటెంట్ సాయి వినీతలను శాలువా, పూలమాలలతో,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ,వీరవల్లి శ్రీలత పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జాతీయ డాక్టర్ డే సందర్భంగా లయన్స్ స్ఫూర్తిక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌విఆర్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ దుర్గాబాయి, డాక్టర్ సుధీర్, డాక్టర్ వినయ్ గౌడ్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వైద్యుల ప్రాముఖ్యత, వారు అందించే సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తిక్లబ్ అధ్యక్షురాలు వెన్న కవిరెడ్డి, జెడ్‌సి లక్ష్మాకాంతరెడ్డి, డిసిలు ఇరిగి కోటేశ్వరి, కోన అండాలు, గాదె రమాదేవి, రోజా, శ్రీదేవి, పద్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్స్ డే వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ విద్యార్థులు డాక్టర్ల వేషాదారణలతో వచ్చి తోటి విద్యార్థులను పరీక్షించి వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. హృదయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం ఏవిధంగా పనిచేస్తాయే వివరించి, ఆహారపు అలవాట్లు, ఆరోగ్య జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పర్వీన్ సుల్తానా, కరస్పాండెంట్ ఎం. ఆనంద్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సూర్య శిల్ప , డాక్టర్ వాసవిలను ఆ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. పీహెచ్‌ఎన్ రాములమ్మ, సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఏఎన్‌ఎంలు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశం, అటెండర్లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అనంతగిరి:** యావత్తు ప్రపంచం వైద్యుల వైపు చూస్తుందని పిహెచ్‌ఎసి వైద్యాధికారి రంజిత్‌కుమార్‌రెడ్డి అన్నారు. వైద్యులకు ఆదర్శమైన పశ్చిమబెం



గాల్ మాజీ సిఎం బీసీరాయ్ జన్మదినం సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రకరకాలుగా ప్రజల్ని పీడిస్తున్న,కొత్తగా పుట్టుకవస్తున్న వ్యాధులపై నుండి తమను రక్షించేది వైద్యులేనని నమ్ముతోందన్నారు.కరోనా బాధితులకు ముందు వరుసలో ఉండి వైద్యసేవలందించిన వైద్యులను మరువదన్నారు.మృత్యువు అంచుల్లో వెళ్లిన ప్రజలను వైద్యులు చికిత్స ద్వారా పునర్జన్మను ప్రసాదించిన దేవుళ్లగా కొలుస్తుందన్నారు.కార్యక్రమంలో వాణి, కొండలమ్మ, హారేందర్‌రెడ్డి,సైదులు,ఉమాదేవి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** జాతీయ వైద్య దినోత్సవాన్ని చౌటుప్పల్ పట్టణంలోని ట్రినిటి విద్యాసంస్థల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 100 మంది విద్యార్థులు వైద్యులుగా వేషాధారణ ధరించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ నేటి తరం పిల్లలు మానవ సంబంధాలను కోనసాగించకుండా యాంత్రిక జీవనం వైపు అలవాటు పడుతున్నారని అన్నారు. నేడు ప్రపంచ వైద్య విధానంలో అనేక మార్పులు సంభవించాయని తెలిపారు. ప్రతి ఒక్కరు రోగాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్‌లో గొప్ప డాక్టర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, డాక్టర్లు రామచంద్రరావు, పద్మ, గున్న రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, కౌన్సిలర్ కాసర్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** డాక్టర్స్‌డే సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని పలువురు డాక్టర్స్‌ను భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు మున్సిపల్‌కౌన్సిలర్‌రత్నాపురంబలరాం సన్మానించారు. స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ భార్గవ్, డాక్టర్ రమ్య, డాక్టర్ నజియా, అజయ్ కుమార్ హాస్పిటల్‌లో డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ కరుణ్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పారిజాతలను కాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పట్టణ ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నాపురం శ్రీశైలం, రాళ్ల బండి కృష్ణ చారి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి కొలిచెలిమి మల్లికార్జున్, ఉపాధ్యక్షులు కడారి కృష్ణ యాదవ్, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎండి మహమూద్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలకు సన్మానం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఎంపిటిసిలు, జెడ్పిటిసిల పధవి కాలం ముగుస్తున్నందున వారికి జెడ్పిచైర్మన్, ఎమ్మెల్యేలు సన్మానించారు. ఎంపీపీ నరాల నిర్మల వెంకట్‌స్వామి, జడ్పీటీసీ బీరు మల్లయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి అన్నా రు. సోమవారం భువనగిరి మండలం హన్మపురం,బస్వపురం,ముత్తిరెడ్డిగూడెం, అనాజీపూర్‌లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపిపి నరాల నిర్మల, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశ్, మచ్చ నర్సింహా, నానెం కృష్ణ, నుచ్చు నాగయ్య, మచ్చ వెంకటేశ్, నాయకులు ఎడ్ల శ్రీనివాస్, శివానంద్, రాంపల్లి కృష్ణ ఉన్నారు.

## సమస్యల పరిష్కారంలో విఫలం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎంసీపీఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందచేసి ఆయన మాట్లాడారు. లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికులకు గతంలో కల్పించిన చట్టాలను అమలు చేయాలని, నూతన క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని, దళితులపై, గిరిజనులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశీ, చంద్రకళ, జ్యోతి, నాగయ్య, సైదులు, మల్లయ్య, మోహన్, సుకన్య, ఎల్లమ్మ, మౌనిక, సందీప్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్‌గా ఇలియాస్‌ఖాన్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా మహమ్మద్ ఇలియాస్‌ఖాన్ ఎన్నికయ్యారు. సోమవారం పట్టణంలోని రెడ్డికాలనీలోగల పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల సమావేశంలో ఇలియాస్‌ఖాన్‌ను ఫ్లోర్ లీడర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు, కౌన్సిలర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, కౌన్సిలర్లు బల్లెం దేవకమ్మఅయోధ్యయ, తలకోల సుజాత, మాలోతు రాణి, కుర్ర చైతన్య, సాధినేని శ్రీనివాస్‌రావు, తిరుమలగిరి స్వర్ణలతవజ్రం, రమావత్ కమ్లిభీమ్లానాయక్, నాయకులు తలకోల శ్రీధర్‌రెడ్డి, బొడ్డు నందకిశోర్, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, షోయబ్, లక్ష్మ య్య, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ప్రజావాణి దరఖాస్తులు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ముమ్మరంగా ప్రజావాణి దరఖాస్తులు 21 వచ్చాయని ఎంపిడిఓ సి మున్నయ్య తెలిపారు. ఇందులో 9 పంచాయతీ రాజ్, 9 రెవిన్యూ, ఒకటి విద్యుత్తు, ఒకటి ఐకెపి, దరఖాస్తులు ఆన్లైన్లో స్వీకరించామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీ ఓ, మండలములోని అన్ని శాఖల అధికారులు సూపర్నెంట్ ఎస్.కె యాకూబ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతుల సలహాలు అవసరం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంఘం కార్యాలయం ముందు రైతు భరోసా కు రైతుల సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది.మండల స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ ఎల్లయ్య రైతులకు రైతు భరోసా పై అవగాహన తగు సూచనలు ఇచ్చారు. రైతులు సర్వే నెంబర్ల వారీగా పంటల వివరాలను గ్రామ విస్తరణాధికారులతో కాగితపూర్వకంగా రాసిచ్చినట్లయితే ఇబ్బందులు రావని తెలిపారు. రైతులు వారి వారి రైతులు ఎక్కువ శాతము సేద్యము చేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని, ఐదు ఎకరాల వరకే పరిమితి చేయాలని, సేద్యము చేయని భూములకు , వెంచర్లకు, గుట్టలకు రైతు భరోసా ఇవ్వద్దని కోరారు. వ్యవసాయ అధికారి హేమలత, సింగిల్ విండో చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, కార్యదర్శి శ్రీనివాసులు, డైరెక్టర్లు బాయికాడి కొండలు, పగడాల లింగయ్య, రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు ఉన్నారు.

# కాల్వల్లో పూడికతీత పనులకు కౌన్సిల్ ఆమోదం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపాలిటీ పరిధిలోని రెండు ప్రధాన మురుగు కాల్వల్లో పూడికతీత పనులు సుమారు రూ.30లక్షలతో చేపట్టే పనులకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు. సోమవారం కార్యాలయ సమావేశం హాల్‌లో మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కమీషనర్ ఎండి.యూసుఫ్ ప్రధాన మురుగు కాల్వలోల పూడిత పనులు చేపట్టేందుకు ఎజెండాపై ప్రతిపాదించగా సమావేశంలో చర్చించి ఆమోదించారు. మిర్యాలగూడ బైపాస్ రోడ్డుపై 4 ఫ్లై ఓవర్లు మంజూరు చేయడం పట్ల ఛైర్మన్ భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు. కాగా కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈ సమావేశానికి హాజరు కాలేదు. సమావేశంలో కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మీభార్గవ్, సుజాతపిచ్చిరెడ్డి, ఇలియాస్, దుర్గా సత్యం, ఉదయ్‌భాస్కర్, సలీం, కుర్ర చైతన్య, స్వర్ణలతవజ్రం, స్రవంతిశ్రీనివాస్, ఉబ్బపల్లి వెంకమ్మ, సాధేఖాబేగంఖాదర్, కమ్లి, రాణి, దేవకమ్మ, చిలుకూరి శ్యామ్, మున్సిపల్ ఇంజనీర్ వెంకన్న, టీపీవో సోమయ్య, రెవెన్యూ ఆఫీసర్ కల్యాణి, శానిటరి ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, జేఏవో ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న ఆర్డీవో సూర్యనారాయణ



**ప్రజాపక్షం/కోదాడః** రెవిన్యూ డివిజనల్ అధికారి సిహెచ్.సూర్యనారాయణ హోదాలో ఉన్నా సాదాసీదాగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నాడని డిఏఓ కరుణా అన్నారు.సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవిన్యూ అధికారులు,కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి ఆర్డీవోకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.కార్యక్రమంలో డిటి అనిల్,భవాని,చల్లా శ్రీను,శ్వేత,రాధిక, పావని,విక్రమ్, నాగమణి పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ఒకరిపై కేసు నమోదు



**ప్రజాపక్షం /మునుగోడు :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపినవరాల ప్రకారం.. మండలంలోని రాయగూడెం గ్రామానికి చెందిన సత్తయ్య అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడని సమాచారంతో దాడి చేసి మద్యాన్ని పట్టుకొని మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మసాన్‌పల్లి పాల సంఘం చైర్మన్‌గా ముత్తమ్మ



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మసాన్‌పల్లి పాల సంఘం చైర్మన్‌గా సోమవారం గోపాల్ దాస్ ముత్తమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో పాల సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, రైతులకు ప్రభుత్వం నుండి అందే ప్రతి ఒక్క పథకాన్ని వారికి అందేవిధంగా చర్యలు తీసుకుంటానని, రైతులకు ప్రభుత్వం నుండి అందే సబ్సిడిని ఇతర పథకాలు అందే విధంగా చూస్తానని ఆమె అన్నారు. నూతన డైరెక్టర్లుగా సింగారం శోభ, యెలిపెద్ది లక్ష్మీ ఎన్నికయ్యారు.

## చోరికి పాల్పడ్డ ఒకరు అరెస్టు

**ప్రజాపక్షం/నేరేడుచర్లః** చోరికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం జూన్ 29న హుజూర్‌నగర్‌లో రోడ్డులోని పాత ఇనుప దుకాణంలో దొంగతనానికి పాల్పడ్డ తాళ్లూరి కనకాచారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడ్డ అతని నుండి రెండు మోటారు సైకిళ్లు, రూ.25 వేలు విలువగల పాత ఇనుమును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై సరూర్‌నగర్, మిర్యాలగూడ టౌన్1 పోలీ స్టేషన్‌లలో కూడా కేసులు ఉన్నట్లు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన లయన్స్‌క్లబ్ కొత్త కమిటీ




**ప్రజాపక్షం/ శాలిగౌరారంః** శాలిగౌరారం లయన్స్ క్లబ్ సేవలు భేష్ గా ఉన్నాయని నల్లగొండ, ఖమ్మం జిల్లాల రెండవ వైస్ గవర్నర్ కేవీ ప్రసాద్ అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో కన్నులు పండుగ గా జరిగింది.ముఖ్య అతిధిగా పాల్గొన్న కేవీ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడంలో శాలిగౌరారం క్లబ్ ముందంజలో ఉందన్నారు. అనతి కాలంలోనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఈ క్లబ్ ఎంతో గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా డెంకల సత్యనారాయణతో పాటు కార్యవర్గాన్ని కేవీ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సంవత్సరం కూడా మండలంలో దాతల సహకారంతో మరింతగా సేవా కార్యక్రమాలు చేసి గుర్తింపు పొందాలన్నారు.ఫాస్ట్ గవర్నర్ గ్యాట్ అంబాసిడర్ లయన్ అమృతపెల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. తన హయాంలో ఏర్పడిన క్లబ్ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. బాడీ ఫ్రీజర్,మహిళలకు కుట్టు శిక్షణ ఏర్పాటు చేసి క్లబ్ ప్రజలకు మరింత దగ్గరయిందన్నారు. క్లబ్ జిల్లా కార్యదర్శి సింహాద్రి శివశంకర్ రావు, కోశాధికారి తుమ్మలూరి మురళీధర్ రెడ్డి తోపాటు డీసీ మెంబర్లు దేవరశెట్టి శ్రీనివాస్, ఎర్ర శంబులింగా రెడ్డి, బాణాల రాంరెడ్డి, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, శాలిగౌరారం క్లబ్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి డెంకల సత్యనారాయణ,మారోజు వెంకటాచారి, కోశాధికారి వడ్లకొండ బిక్షం, బచ్చు ఆంజనేయులు, గుండ్ల రామ్మూర్తి , చామల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ కోసం ప్రత్యేకంగా ఉచిత ఖాతా

### ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్ ఉద్దంసింగ్




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ః** విద్యార్థులకు స్కాలర్‌షిప్ కోసం తమ బ్యాంకు నందు ఉచిత అకౌంట్ ఇవ్వబడుతుందని స్థానిక ఎస్‌బిఐ డిప్యూటి మేనేజర్ ఉద్దంసింగ్ అన్నారు.సోమవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 69 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో 150 మంది విద్యార్థినులకు నోట్ పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అకౌంట్ తీసుకోవడం వలన చదువు పూర్తయ్యే వరకు అకౌంట్ ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులకు పర్సనల్, హౌసింగ్ లోన్లతో పాటు వార్షికోత్సవం సందర్భంగా తక్కువ వడ్డీరేట్లకు లోన్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో మా వంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగి వినోద్,బ్యాంకు సిబ్బంది పరకాల రాము,పోలగాని వెంకటేష్, సెక్యూరిటీ సిబ్బంది వెంకటేశ్వర్లు, చేతు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులతో మరింతగా ఎదగాలి




**ప్రజాపక్షం/అనంతగిరిః** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 69వ వార్షికోత్సవం సందర్భంగా కోదాడ పరిధిలోని ఎస్బీఐ నాలుగు బ్రాంచ్ మేనేజర్లు కలసి మండలంలోని గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్,ప్రింటర్‌ని బహుకరించారు.అనంతరం పాఠశాల ఎస్‌బిఐ బ్రాంచి మేనేజర్‌లు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ మేనేజర్లు సందీప్‌కుమార్, వీరస్వామి,మౌనిక,కార్యాలాల్ పటేల్ మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థులకు అందే సాయం మాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో స్థిరపడాలని కోరారు. అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తల్లాడ శ్రీనివాసరావు, ఏఏపిసి కమిటీ చైర్మన్ జిల్లా అరుణ్, వంకాయలపాటి రమేష్, ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి,లక్ష్మీ నరసయ్య, ఉపేందర్, విజయ్‌కుమార్, వెంకటరత్నం, వేణు, ఎల్లయ్య, శ్రీధర్, నాగేశ్వరరావు, రజిని తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట



**ప్రజాపక్షం/ రామన్నపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పించి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని నీర్నెముల, శోభనాద్రిపురం, ఇంద్రపాలనగరం, బోగారం, సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం, కొమ్మాయిగూడెం, జనంపల్లి గ్రామాల్లో కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణిబాలనర్సయ్య, జడ్పీటీసీ పున్నా లక్ష్మీ జగన్మోహన్, తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో యాకుబ్‌నాయక్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి.రేహాన్, వనం హర్షిణిచంద్రశేఖర్, నాయకులు రాజిరెడ్డి, నర్సిరెడ్డి, ముత్యాల సుజాతరవి, జమీరొద్దిన్, జెల్లా వెంకటేశం, ఎండి.అక్రమ్, సాల్వేరు లింగం తదితరులు పాల్గొన్నారు.
ఫోటోరైటప్: అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే.

## ఆదర్శ మండలంగా గుర్తింపు తీసుకువచ్చాం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రజాప్రతినిధుల అధికారుల సహకారంతో రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా గుర్తింపు తీసుకువచ్చామని ఎంపీపీ ఎరుకల సుధాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవి వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవి కాలంలో ఎలాంటి వడిదుడుకులు లేకుండా గ్రామాల అభివృద్ధి కోసం, పాఠశాలల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశామని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో పాఠశాల విద్యార్థులకు ఉదయం వేళలో బ్రేక్ఫాస్ట్ ఏర్పాటు చేశామని వారి కృషి అభినందనీయమని అన్నారు. పదవి కాలంలో అధికారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమన్యాయంతో ఎప్పటికప్పుడు గ్రామాల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేశానన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఎంపీపీ సుధాకర్ గౌడ్, జెడ్పిటిసి గోలి ప్రనిత పింగల్‌రెడ్డిని 14 మంది ఎంపీటీసీలను మండల పరిషత్ కార్యాలయ ఎంపీడీవో కె.శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితోపాటు పంచాయతీ కార్యదర్శులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా మాజీ సర్పంచులు ఆయన అభిమానులు పదవి విరమణ సందర్భంగా సన్మానించారు. తాసిల్దార్ ఎం.శ్రీధర్, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఎంపీటీసీలు రామాంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు సత్తిరెడ్డి, కార్యదర్శి సుధాకర్, మాజీ సర్పంచులు ఘనంగా సన్మానించారు.

# ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేయాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అధికారులు నిబద్ధతతో పనిచేయాలని లేదంటే వేరే ప్రాంతానికి బదిలీ వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హెచ్చరించారు. సోమవారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో మండల సర్వసభ సమావేశంలో వారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యుత్, రెవెన్యూ శాఖల సమీక్షలో ఎమ్మెల్యే అధికారుల పనితీరుపై హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేద్దామన్నారు. ప్రజా సమస్యలపై ఎక్కడ అలసత్వం వహించరాదని అధికారులకు నొక్కి చెప్పారు. సర్వసభ సమావేశం అనంతరం మూడు రోజుల్లో పదవి విరమణ పొందుతున్న ఎంపీపీ గంధమల్ల అశోక్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకష్, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, ఆరె ప్రశాంత్, సొంటెం కవిత, బాకీ లక్ష్మి రామలయ్య, జూకంటి అనురాధలను పూలమాలలు వేసి శాలువతో సన్మానించి షీల్డ్ బహుకరించారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, ఏసీపి రమేష్, యాదగిరిగుట్ట సీఐ కొండలరావు, మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం మీనా, వెటర్నరీ డాక్టర్ చైతన్య నవీన్ రెడ్డి, ఏవో దీప్తి, పంచాయతీరాజ్ ఏఈ నవ్య, శారాజిపేట పిహెచ్ సి డాక్టర్ నవీన్, మాజీ సర్పంచులు లక్ష్మీప్రసాద్ రెడ్డి, రాంప్రసాద్, పండరి శ్రీశైలం, సమరసింహారెడ్డి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## మచ్చ నరసింహ్మాగౌడ్‌కు అభినందన



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** బస్వాపురం మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చనరసింహ గౌడ్ జన్మదిన వేడుకలను బస్వాపురంలో సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సమక్ష్యంలో కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మం డల కేంద్రంలో దేవరకొండ రమేష్ చారి, ఎత్తరి దుర్గమ్మలు ఇటీవల మరణించినందున వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టి నాయకులు బాల్ద శ్రీశైలం పరామర్శించి వారి కుటుంబాలకు 50kg బియ్యం అందజేశారు. అన్ని రకాలుగా బాసటగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, ఆలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, భూమండ్ల శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, కురుమ సంఘం ఉపాధ్యక్షులు దడిగ సిద్దులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య, భూమండ్ల ఇస్తారి, లోడే మల్లేష్, ఎండి లతీఫ్,ఎత్తరి బాలరాజు, శివరాత్రి యాదగిరి, నకిర్త భీమర్జున్, వడ్డెబోయిన నరసింహ, చీరాల మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, పంతంగి ఉదయ్, వట్టిపల్లి మధు, బాల్ద మధు గవ్వల సిద్ధులు, భూమండ్ల మహేష్, పల్లపు పవన్, భూమండ్ల ఉమేష్, బొలగాని ప్రవీణ్, లోడే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** తుర్కపల్లి మండలంలోని ఇబ్రాహింపురం గ్రామంలోని మదర్ డైరీ పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం ఎన్నిక సోమవారం నిర్వహించారు. పాలసంఘం డైరెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో నాగాయపల్లి నర్సయ్యను ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. చైర్మన్ నాగాయపల్లి నర్సయ్య మాట్లాడుతూ డైరెక్టర్లు, పాల ఉత్పత్తి దారుల సహకారంతో పాలసంఘం అభివృద్ధి కోసం కృషిచేస్తానని తెలిపారు. డైరెక్టర్లు మెండు నర్సిరెడ్డి, గుజ్జుక కొమురయ్య, బొడ్డేలి ఆంజనేయులు, నాగారం కిష్టయ్య, బొడ్డేలి కనకయ్య, ఎర్ర రాజు, నాగరం నర్సింహులు, నర్సిరెడ్డి, బొడ్డేలి అంజయ్య, నాగాయపల్లి శివరాములు, జంగ సోమిరెడ్డి,కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారికే రైతుభరోసా ఇవ్వండి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతులకు అమలు చేయబోతున్న రైతు భరోసా పథకానికి ఆదాయ పన్ను రిటరన్స్ అనుసంధానం మినహాయించాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి వ్యవసాయ ఉన్నతాధికారులను అధికారులను కోరారు. పట్టణ కేంద్రంలోని ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆయన అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశంలో పథకంపై రైతుల సూచనలు అభిప్రాయాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రైతుల నుండి వారి వారి సూచనలు అభిప్రాయాలు సేకరించి రైతు భరోసాకు నిజమైన అర్హులైన వారిని ప్రకటించేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని అన్నారు. గెజిటెడ్ హోదా కలిగిన వారిని అతిపెద్ద ఉన్నత ఉద్యోగాలు కలిగిన వారిని రైతు భరోసాకు అనర్హులుగా ప్రకటించాలి తప్ప నిజమైన వ్యవసాయం చేసుకొని బ్రతికే వారికి అన్యాయం చేయకుండా వారికి లబ్ధి చేకూరేటట్లు ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మండల వ్యవసాయ అధికారి ఏజాస్ ఖాన్, ఏఎస్పి లక్ష్మి , టి శ్వేత, నరేష్, శిరీష, పవిత్రన్, క్రాంతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొరటికల్ పాల ఉత్పత్తిదారుల చైర్మన్‌గా చుంచు మల్లయ్య

**ప్రజాపక్షం/ఆత్మకూరు(యం):** మండలంలోని కొరటికల్ గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్‌గా చుంచు మల్లయ్య ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా పన్నాల ఎల్లారెడ్డి, కందటి శ్రీనివాస్ రెడ్డి, చామకూర వెంకటయ్య,చిన్నం ముత్యాలు,రంగు మల్లయ్య,పెద్దిరెడ్డి సుధలక్ష్మి , లగ్గాల శంకరయ్య, శ్రీరాముల భవనా ఋషి,కట్టెకోల చిన్న యాదయ్య ఎన్నికయ్యారు. తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు కందటి అనంతరెడ్డి, మాజీ పాల సంఘం చైర్మన్ శ్రీరాముల భవన ఋషి, బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,పాల సంఘం సెక్రటరీ గజ్జెల్లి వినయ్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, పెద్దిరెడ్డి నారాయణ రెడ్డి, గజ్జెల్లి ఎల్లయ్య, లగ్గాల నరేష్, చుంచు బాలరాజు,చుంచు నాగరాజు,చుంచు లక్ష్మయ్య, చుంచు వీరస్వామి, కొమురెల్లి సత్తిరెడ్డి,మబ్బు సోమయ్య ,జిల్లపల్లి నర్సయ్య ఖమ్మంపాటి నర్సయ్య,కోల నర్సయ్య,బస్వ శంకరయ్య,చిన్నం ముత్యాలు ,కోల నర్సయ్య,రంగు సత్యం, లగ్గాల అంజయ్య,గంధశీల మల్లయ్య,బుర్ర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫండ్స్ దుర్వినియోగంపై తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రంలో గల అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ యజమాన్యం సిఎస్ఆర్ ఫండ్స్ విషయంలో ప్రతి సంవత్సరం రూ.20 నుండి 50 లక్షల రూపాయల నిధుల దుర్వినియోగంపై మండల కేంద్రానికి చెందిన వీరంరెడ్డి నరేందర్‌రెడ్డి సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ టి. సురేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని సీతా మెమోరియల్ స్కూల్ ఎటువంటి ఉచిత విద్య,ఫీజుల్లో రాయితీలు లేకుండా తల్లిదండ్రుల వద్ద నుండి ఫీజులు వసూల చేస్తుందన్నారు.ప్రతి సంవత్సరం ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ అంటూ రూ.20 నుండి 50 లక్షల వరకు సిఎస్ఆర్ ఫండ్స్ కింద సీతా మెమోరియల్ స్కూల్‌కు ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేస్తుందని



ఇలా నిధులు దుర్వి నియోగం చేస్తూ ప్రతి సంవత్సరం చెన్నైకి రూ.20 నుండి 50లక్షల వరకు సిఎస్ఆర్ నిదులు పోతున్నాయని, ఇప్పటి వరకు గ్రామంలో మినరల్‌వాటర్ల ప్లాంట్, మెడికల్ క్యాంపు ఒక్కటికూడా నిర్వహించలేదన్నారు.ఇప్పటికైనా తక్షణమే చర్యలు తీసుకుని సిఎస్ఆర్ నిధులను గ్రామ అభివృద్ధి కొరకు ఉపయోగి ంచాలన్నారు. నిధులను సంబంధించిన దుర్వినియోగ పత్రాలను దరఖాస్తు ఫారంతో అందచేసినట్లు ఆయన తెలిపారు.వెంటనే స్పందించి అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఇన్‌చార్జి ఎంపిడిఓగా గాదరి సుందరయ్య

**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** శాలిగౌరారం మండల ఇన్చార్జి ఎంపిడిఓగా గాదరి సుందరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ఎంపిడిఓ గా బాధ్యతలు నిర్వహించిన రేఖల లక్ష్మయ్య పదవి విరమణ పొందారు. జిల్లా పరిషత్ వారి ఆదేశాలతో సుందరయ్య ఇన్చార్జి ఎంపిడిఓ గా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

## డాక్టర్లు భగవంతుడి ప్రతిరూపాలు




**ప్రజాపక్షం/ నిడమనూరు:** వృత్తిని కలిగిన డాక్టర్లు భగవంతుని ప్రతిరూపాలని లైన్ పోలే డేవిడ్, లైన్ పాంపాటి శ్రీనివాస్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మాధవ్ కుమార్‌ను లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మను ఇస్తారని పవిత్రమైన డాక్టర్ వృత్తి ఎంతో గొప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మధు, పి హెచ్ ఎన్ శశిరేఖ, సూపర్వైజర్ కిరిబాయ్, నవ్య, జలీల్ పాషా, స్వరూప, తదితరులుపాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రైతుబంధు ఇవ్వాలి



**ప్రజాపక్షం/నాంపల్లి;** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం సింగల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. రైతు బంధుకు సంబంధించి వివిధ గ్రామాల రైతులు తమ సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది అని కనీసం పది ఎకరాల వరకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతు బందు ఇవ్వాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో తీర్మానించడం జరిగింది. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా రైతులు మేలు జరిగే విధంగా రైతు బంధు ఇవ్వాలని వివిధ గ్రామాల రైతులు కోరడం జరిగింది. ఈ సలహాలు, సూచనలు కమిటి ఆమోదించి నివేదికను అధికారికంగా అధికారులకు సమర్పించడం జరుగుతుందని చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో అగ్రికల్చర్ ఏడి ఎల్లయ్య, ఏవో , సహకార జాయింట్ రిజిస్టర్ రామనరసయ్య, సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, వైస్ చైర్మన్, డైరెక్టర్, వైస్ చైర్మన్ సత్తయ్య, వెంకట్‌రెడ్డి, సతీష్ ఆదిరెడ్డి, సత్తయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని బదిలీ తట్టుకోలేక ఏడ్చిన విద్యార్థులు

**ప్రజాపక్షం/డిండి;** రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయు బదిలిల్లో భాగంగా బదిలీ అయిన తమ ఉపాధ్యాయుడు తమ నుండి దూరమవుతున్న విషయాన్ని జీర్ణించుకోలేని చిన్నారులు గుండెలు విలపించేలా మాస్టార్‌ను పట్టుకొని ఏడ్చిన ఉదంతం సోమవారం నల్గొండ జిల్లా గుండ్లపల్లి మండలంలోని వావిల్‌కోల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జిల్లాలో బదిలీ కారణంగా గుండ్లపల్లి మండలంలోని వావిల్‌కోల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ముద్దాడ బాలరాజు బదిలీ కారణంగా మరోపాఠశాలకు బదిలీ కావడంతో సోమవారం తమ మాస్టార్‌ను చూసి విద్యార్థులు మమ్మల్ని వదిలి పోవద్దంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు. విద్యార్థులను ఓదార్చలేక మాస్టార్ సైతం కంటతడి పెట్టడంతో పలువురు గ్రామస్తులు సైతం కంటతడి పెట్టారు. పాఠశాల అభివృద్ధికి బాలరాజు ఎంతో కృషి చేయడంతో పాటు విద్యార్థుల మనసులను గెలవడంతో బాలరాజు చూపించిన చొరవ విలువైందని గ్రామస్థులు కొనియాడారు.

# కుల రహిత సమాజాన్ని స్థాపించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** కుల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కిరాణ ఫ్యాన్సీ మర్చెంట్ అసోసియేషన్ భవన్‌లో జరుగుతున్న కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో కులం పేరుతో జరుగుతున్న బంధనాలను తెగ్గొట్టడం కోసం కెవిపిఎస్ దళితులందరని ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రయోజనాల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు మనువాద పాలకులు కుట్రలు చేయడం దుర్మార్గం అన్నారు. రెండు రోజుల శిక్షణ తరగతుల్లో మత ం, మతోన్మాదం సబ్జెక్టుపై వ్యవసాయ కార్మిక




సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు బోధించారు.సిఐటియుజిల్లాప్రధానకార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్‌రావు, నాయకులు నందిగామ సైదులు, దుర్గారావు, మీసాల వీరబాబు, పిండిగ నాగమణి, సుధాకర్,రమణ,వెంకటేశ్వర్లు,సురేష్,గిరి,శ్రీను ఉన్నారు.

# వచ్చే సోమవారం నుండి జిల్లా స్థాయిలో ప్రజావాణి

**ప్రజాపక్షం /నల్లగొండ :** వచ్చే సోమవారం నుండి జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ విషయమై సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండలాధికారులతో ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం నుండి గ్రామ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. గ్రామస్థాయి ప్రజావాణి కార్యక్రమానికి గ్రామ ప్రత్యేక అధికారితో పాటు, పంచాయతీ కార్యదర్శి ,ఏఈఓ, అంగన్వాడి టీచర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఏఎన్ఎం తదితరులు వారికి సంబంధించిన వివరాలతో హాజరుకావాలని, ప్రతి




వారం ఒక విషయంపై దృష్టి సారించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో పరిష్కారం అయ్యేవాటికి పంచాయతీ కార్యదర్శులు అన్నిటిని మాన్యువల్ గా రిజిస్టర్ లో నమోదు చేసి ఉంచాలని తెలిపారు. మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన తర్వాత వారి సలహా మేరకు వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. వచ్చే సోమవారం నుండి జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలొ విద్య, వైద్యం, అత్యవసర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, అలాగే మండల స్థాయిలో ఫిర్యాదులు సమర్పించి అక్కడ 15 రోజులైనా పరిష్కారం కాని వాటిని ఇక్కడ సమర్పించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి పూర్ణచంద్ర, జెడ్‌పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా ప్రజావాణి నోడల్ ఆఫీసర్ శ్రీదేవి, మండల ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# వైద్యుల ఖాళీ పోస్టుల భర్తీ కోసం వినతి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా పెంచి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, చిట్యాల భువనగిరి ఆర్అండ్‌బీ రోడ్డు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంబాల స్థాణంలో టవర్లను ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయించాలని, పలు గ్రామాల్లో వీదిలైట్లు వేయించాలని సీపీఐ



మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా ఎమ్మెల్యే వీరేశంకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఉట్కూరి శోభానరసింహా, భగవంతు , రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య, రమేష్, గంగాపురం, వెంకటయ్య, ఉట్కూరి కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు

**(మొదటిపేజీ తరువాయి)**

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, సామాన్య కుటుంబంలో జన్మించి అబ్దుల్ కలాం రాకెట్ ను కనుక్కోవడమే కాకుండా, భారతదేశ రాష్ట్రపతిగా పని చేశారని, మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని బాగా కష్టపడి చదివి జిల్లాకు, తల్లిదండ్రులకు ,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి 20 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఎస్ ఎల్ బి సి పాఠశాల రాష్ట్రంలోనే అన్నింటిలో ముందుండాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం విద్యార్థులు నామూషిగా భావించవద్దని ,గ్రామీణ ప్రాంతం నుండి వస్తున్న విద్యార్థులకు గ్రామ ప్రాంతాల సమస్యలపై మంచి అవగాహన ఉంటుందని, అమ్మాయిలు దేనికి తీసిపోరాని,అబ్బాయిల కన్నా మెరుగ్గా చదువుతారని, ఎంతో శక్తితో, పట్టుదలతో అన్ని విషయాలలో ముందు ఉంటుందని, చదువు అనే ఆయుధాన్ని ఉపయోగించి ఏదైనా సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థినులను అన్నింటిలో తీర్చిదిద్దాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ సి ఓ అరుణకుమారి, ప్రిన్సిపల్ లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

**రాజ్యాంగం వల్లనే తెలంగాణ వచ్చింది**

**నల్లగొండ టౌన్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంవల్లనే తెలంగాణ వచ్చిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని 13 వ వార్డు మామిళ్లగూడెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ గడచిన 10 ఏళ్లలో రాష్ట్రం ఎంతో వెనకబడిపోయిందని, తాము అధికారం లోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు ఎల్పిజి కనెక్షన్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే నెలలో ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని వెల్లడించారు.


## సామేల్‌కు చేదు అనుభవం

**(మొదటిపేజీ తరువాయి)**

సురేందర్ రెడ్డికి ఎమ్మెల్యే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో అధికారం లేకున్నా పది సంవత్సరాలుగా పార్టీని అంటిపెట్టుకున్న తమకు దక్కని గౌరవం బిఆర్ఎస్ వలస నేతలకు దక్కడంతో ఆగ్రహానికి లోనయ్యారు. సూర్యాపేటజనగాం ప్రధాన రహదారిపై బైఠాయించి ఎమ్మెల్యే మందుల సామేల్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి ఆయన వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు కలగజేసుకోని పరిస్థితిని చక్కదిద్దారు.

## స్వర్ణగిరిలో ప్రముఖ సింగర్ పూజలు

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి శివారులో ఉన్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని ప్రముఖ సింగల్ హారిక నారాయణ్ సోమవారం ధర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో పలు గీతాలు ఆలపించారు.



## అంగన్వాడీ కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండల కేంద్రంలో నూతన అంగన్వాడి కేంద్రాన్ని మిర్యాలగూడ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎంఎల్‌సీ కలిసి నర్సిరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు గర్భిణీ మహిళలకు పౌష్టికహార పదార్థాలు అందించడమే కాకుండా చిన్న పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించి బడిబాట పట్టే విధంగా తీర్చిదిద్దే మాతృ కేంద్రాలని కొనియాడారు. అక్షరాల నేర్పడానికి గుడిగా విద్యాబుద్ధులు నేర్పే గురువులే దైవాలు అని కొనియాడారు. ఈ అంగన్వాడి కేంద్రంలో విద్యాబుద్ధులు నేర్చిన పిల్లలను ఐఏఎస్, ఐపిఎస్‌లుగా ఎదగాలని అంగనవాడి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీత, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధన, ఎంపిటిసిలు చైతన్య రెడ్డి, పల్ల వీరయ్య, ఐసిడిసి చంద్రకళ, కాంగ్రెస్ నాయకులు బుంగ వెంకన్న, పూటల శీను, కృపయ్య, రొండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొత్త స్థానాల్లో విధుల్లో చేరిన ఉపాధ్యాయులు



**ప్రజాపక్షం/కోదాడః** గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ బదిలీలకు ఉన్న అడ్డంకులను తొలగించి రాష్ట్ర ప్రభుత్వం సజావుఆ బదిలీలు నిర్వహించింది. సోమవారం ఉపాధ్యాయులకు బదిలీ ఉత్తర్వులు అందాయి. బదిలీ అయిన ఉపాధ్యాయులు ఆయా మండలాల నుండి విధుల నుండి విడుదలై కొత్త మండలాల్లోని పాఠశాలల్లో విధుల్లో చేరారు.విడుదల,జాయినింగ్ ఉత్తర్వులను మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగ కుండా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో అందుబాటులో ఉండి జారీ చేశారు. కోదాడ,చిలుకూరు,మునగాల,నడిగూడెం,అనంతగిరి మండలాలకు ఒక్కరే ఎంఈవో కావడంతో ఐదు మండలాల్లో సుమారు 500 మంది బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఉత్తర్వులపై సంతకాలు అలుపెరగకుండా విరామం లేకుండా చేసి ప్రక్రియను సజావుగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సందడి నెలకొన్నది. అనంతం ఎంఈవో మాట్లాడుతూ నూతన స్థానాల్లో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉపేందర్ కుటుంబానికి సాయం

**ప్రజాపక్షం/మోతె:** మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మంద ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో



సోమవారం భవన కార్మిక సంఘం నాయకులు రూ. 30వేల ఆర్థికసాయం అందజేశారు.భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు మాట్లాడుతూ ఉపేందర్ కుటుంబానికి ఆదుకునేందుకు నామవరం గ్రామ భవన నిర్మాణ కార్మికులు రూ. 7200, రాఘవపురం కార్మికులు రూ. 1500, విభళపురం కార్మికులు రూ. 4వేలు, మామిళ్ళగూడెం కార్మికులు రూ. 3వేలు, మోతె కార్మికులు రూ. 2600, తుమ్మలపల్లి కార్మికులు 11,500లు చొప్పున ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, నార్ల రంగయ్య పాల్గొన్నారు.